వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 10 మే 2025

## వాహనాల తనిఖీ..

**సుండుపల్లి, మే 09,ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి సమీపంలోని భైరవగుట ప్రాంతంలో యస్ ఐ ముత్యాల శ్రీనివాసులు వాహనాల తనిఖీని చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనానికి సంబంధించిన ఆర్ సి లైసెన్స్ కలిగి ఉండాలన్నారు, వాహనదారులు ఆర్ సి లైసెన్స్ హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,



## అమర వీరుడు మురళీ నాయిక్

### మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, మే 9 ప్రభాతవార్త**



సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని మంత్రివర్యులు ఆకాంక్షించారు. మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందన్నారు. జవాన్ల త్యాగాల వల్లే మనం సురక్షితంగా జీవించగలుగుతున్నామని మంత్రివర్యులు పేర్కొన్నారు.

# బ్రహ్మంగారిమహాప్రసాదం మహా భాగ్యం



**బ్రహ్మంగారిమఠం మే 9 ప్రభాతవార్త**
యోగులకు, పుంగవులకు అవధూతలకు నిలయమైన బ్రహ్మంగారిమఠం నందు జీవ సమాధి నిష్ఠ వహించిన జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు 4వ తేదీనుండి మఠంఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, ఆధ్వర్యంలో వైభవంగా శుక్రవారం మహా ప్రసాదం వినియోగంతో బ్రహ్మంగారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు ముగిసినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. ఆరు రోజులపాటు నిర్వహించిన ఈ ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలలనుండి కాకుండా పక్క రాష్ట్రాల నుండి భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొని దర్శించుకుని తరించారు. 6వరోజు మహా ప్రసాదం విని యోగంతో బ్రహ్మంగారి 332వ ఆరాధన ఉత్సవాలు ముగిసినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.



### శ్రీ కనుమ పోలేరమ్మకు చీర సారే

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన గురు పూజమహోత్సవాల సందర్భంగా మాతగోవిం దమాంబ శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారి రథోత్సవం మరుసటి రోజు గతంలో ఆనవాయుతీగా జరుగు తున్నటువంటి గ్రామ దేవత శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి జాతరను మళ్ళీ ప్రారంభించాలనే ఉద్దేశంతో ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర సారెతో బ్రహ్మంగారి వంశస్థులు పూర్వపు పీఠాధిపతులు శ్రీ వీరభోగవసంత వెంకటేశ్వరస్వాముల వారి కుమారులు శ్రీ వెంకటాద్రిస్వామి, ధర్మపత్ని ఉమాదేవి,వీరంభట్లయ్య ధర్మపత్ని ఉమామహేశ్వరి,దత్తాత్రేయస్వామి ధర్మ పత్ని రాధ, సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లోగ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్లును ప్రారంభించిన చమర్తి జగన్మోహన్ రాజు



**సిద్ధవటం మే 9 ప్రభాతవార్త**
రాజంపేట నియోజకవర్గ పరిధిలోని సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరాపేట లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్లకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. చమర్తి రాక సందర్భంగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలు స్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం తోపాటు రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న ప్రతి పల్లె అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హ యాంలో ఏ ఒక్క పల్లె కూడా అభివృద్ధి చెందలేదని, ఒక తట్టడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన వైసీపీ పై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రమంతా అభివృద్ధి బాటలో నడుస్తుందని, కూటమి అంటే అభివృద్ధి అని అభివృద్ధి అంటే కూటమి అని ప్రజలు నమ్ము తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ, మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామా నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి, తుర్రా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు, సాదక్ భాష, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, నిత్యపూజ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పుత్త బాబు, మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, సుబ్బరాయుడు యాదవ్, బొడ్డే వెంకటరమణ నాయుడు, రాసాల కదిరయ్య, వీరనాల రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి, వెంకట్రా మయ్య, గిరియం నరసింహులు, శివరామకృష్ణ, పుత్త విజయ్, హరి, మురళి, భాకరాపేట యూత్, కాడే రెడ్డయ్య నాయుడు, ఎర్రనాగు శ్రీనివాసులు కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గంజాయి గ్యాంబ్లింగ్ కేసులో

# 9మంది అరెస్ట్



**ఖాజీపేట, మే 09, ప్రభాతవార్త:**
ఖాజీపేట మండలం చెన్నముక్క పల్లి దగ్గర పేకాట ఆడుతూ గంజాయి అమ్మకాలు చేస్తున్న 9మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ మోహన్ తెలిపారు. శుక్రవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేస్తూ చెన్నముక్కపల్లి దగ్గర గత ఒక కోళ్ల ఫారం దగ్గర చెట్ల కింద కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతూ గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం రావడంతో మెరుపు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో జూదం ఆడుతూ గంజాయి అమ్ముతున్న 9మందిని పట్టుకోగా ముగ్గురు పారిపోయినట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారి నుండి 52పేక ముక్కలు, 20,500నగదు మరి యు రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అరెస్ట్ కాబడిన వారిలో ఖాజీపేట మండలం చెన్నముక్క పల్లికి చెందిన దుర్గం ఖాదర్ బాషా, ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామానికి చెందిన రెడ్డెం శివ లక్ష్మీ నారాయణ రెడ్డి, చెన్నూరు మండలం దౌలతాపురానికి చెందిన సిద్ధం గారి గురుమహేశ్వర్ రెడ్డి, చెన్నూరు మండలం బెస్త కాలనీకి చెందిన మాచుపల్లి గుర్రప్ప, పెండ్లిమర్రి మండలం పాత సంగటిపల్లి గ్రామానికి చెందిన ఇరగమ్‌రెడ్డి భరత్ రెడ్డి, కడప మండలం అలంఖాన్ పల్లి గ్రామానికి చెందిన నాగూర్ బాష, వల్లూరు మండలం కోట్లూరు గ్రామానికి చెందిన షేక్ కమల్ బాష, కడప టౌన్‌కి చెందిన ఆకుల లక్ష్మిరెడ్డి, చింతకొమ్మదిన్నె మండలం కమ్మవారి పల్లికి చెందిన గజ్జల రెడ్డిలు ఉన్నారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. దాడుల్లో సీఐ మోహన్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుకు వినతి

**రాయచోటి మే 9 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మరింత అభివృద్ధి చేయడానికి జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు అత్యవసరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుని కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాన్ని రాయచోటిలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా, శ్రీనివాసపురం వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, హంద్రీనీవా సుజల స్రవంతి (HNSS) పథకం కింద రూ.290 కోట్ల నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే రాయచోటి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగు నీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు.అంతేగాక, రాయచోటి నియోజకవర్గంలో మిగిలిన మున్సిపాలిటీల్లో నెలకొన్న సాగునీటి సమస్యలపై కూడా మంత్రి చంద్రబాబు నాయుడికి వివరించి, తక్షణ పరిష్కారం కోసం నిధుల కేటాయింపు జరగాలని కోరారు. ఈ అభ్యర్థనలు అన్నింటి ద్వారా వెనుకబడిన రాయచోటి నియోజకవర్గవర్గంతో పాటుగా, నూతన జిల్లా అభివృద్ధికి పునరుజ్జీవనం లాభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్యాస్ గీజర్ పేలి ఐదు లక్షల నష్టం

**ప్రొద్దుటూరు మే 9 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక సాయిబాబా గుడి వెనకాల ఉండే పోసా రామకృష్ణ ఇంటిలో గ్యాస్ గీజర్ పేలి ఐదు లక్షల విలువగల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిసింది. బాధితుడు రామకృష్ణ కథనం మేరకు గ్యాస్ గీజర్ ఆన్ చేయడంతో ఒక్కసారిగా మంటలు రావడంతో భయభ్రాంతులకు గురై కేకలు వేయగా చుట్టుపక్కల వారు చేరుకొని అతని రక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ గీజర్ పెరగడం వల్ల ఐదు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన వివరించారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన పీడీ



**దువ్వూరు, మే 09, ప్రభాతవార్త:**
మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఆదిశేశారెడ్డి శుక్ర వారం పరిశీలించారు. ఆయన మండలంలోని నేల టూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పంట కుంటల నిర్మాణాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అలాగే దువ్వూరు పంచాయతీలో ఉపాధి పనులను పరిశీలించి అక్కడ పని చేస్తున్న శ్రామికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. కృష్ణంపల్లెలో క్లోరి పరి రక్షణలో భాగంగా సాగు చేసిన పూల తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రా మకృష్ణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ప్రజలకు అవసరమైన పనులు చేయా లన్నారు. ఎక్కడ కూడ అవినీతి జరగరాదని జరిగి తే చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో ఈసి ఇందిరా ప్రియాకం, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్నా విరమించి విధుల్లోకి చేరండి

**వేంపల్లె :మే 09.(ప్రభాత వార్త)**
పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి గత 5 నెలలుగా జీతాలు రాక పోవడంతో విధుల్లోకి వెళ్లకుండా రెండు రోజులైనా శుక్రవారం పంచాయతీ సిబ్బంది ధర్నా చేపట్టారు. దీంతో కూటమి నేతలైన టిడిపి మం డల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి జీతాలు విషయంపై పంచాయతీ కా ర్యదర్శి రామసుబ్బారెడ్డితో చర్చించి జీతాలు మంజూరు చేయాలని కోరడంతో జీతాలు మంజూరుకు ఇఓ రామసుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. దీం తో ధర్నా చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కూడ టిడిపి మండల కన్వీనర్ రామము నిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు చర్చించి అందరికి జీతాలు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామని ధర్నాను విర మించి విధులకు హాజరు కావాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో టిడి పి నాయకులు ఇచ్చిన హామీ మేరకు విధుల్లోకి చేరుతామని సిబ్బంది హామీ ఇ చ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసు_్తన్న కార్మికులకు ప్రస్తుతం ఒక్కరికి రూ. 10 వేలు చోప్పున చెల్లింపులు చెల్లి స్తామని ఇఓ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామపంచాయతీలో రూ 16 లక్ష లు ఉన్నాయని వాటిని సిబ్బంది జీతాలు కోసం ఉపయోగిస్తామని ఇఓ చెప్పి నట్లు వారు చెప్పారు. ముం దు జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఇఓను కోరడంతో ఆయన కూడ స్పదించినట్లు చెప్పారు. అలాగే ఈనెలాఖరకు మార్కెట్ టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో సిబ్బందికి మొత్తం జీతాలు చెల్లి స్తామని కార్మికులకు ఇఓ హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇవ్వాల్సిన అవసరం లేదని ముందు కార్మికుల జీతాలకు, తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు ఖర్చు పెట్టాలని ఇఓను కోరినట్లు చెప్పారు. ఇఓ హామీ మేరకు సిబ్బందితో ధర్నాను విరమించి విధులకు హాజరు అయ్యేలాగా చేసి నట్లు చెప్పారు. తమ హామీని ఒప్పుకొని ధర్నాను విరమించిన కార్మికులకు, ఇఓకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణవలి నామ వేమ కుమార్ డకా రమేష్ షేక్ మొహమ్మద్ మొదలగు వారు పాల్గొన్నారు.



### ప్రకృతి వ్యవసాయం - సమతుల్య ఆహారంతో

# ఆరోగ్యపరిరక్షణకు ముందడుగు

**రాయచోటి మే 9 ప్రభాతవార్త**
డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ మార్గదర్శకత్వంలో మండలం లోని కేశపురం గ్రామం వివో వన్ హరిజనవాడ అంగన్వాడి సెంటర్లో ప్రకృతి వ్యవసాయం (ఎపిసిఎన్ ) మరియు ఆరోగ్య పోషకానికి గల సంబంధం, వాతావరణ మార్పులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంటి శ్రీనివాసులు లబ్ధిదారులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా, రసాయన మందులు లేకుండా ప్రకృతి వనరులతో పంటల సాగు గురించి వివరించారు. ఆరోగ్య పోషణ విభాగం నుంచి ఎనఎఫ్ పావని గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, కిశోర బాలికలు, వృద్ధులకు సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఫార్మర్ న్యూట్రిషన్ స్కూల్ (ఎఫ్ యన్ యస్ ) కార్యక్రమం కింద చిరుధాన్యాలతో తయారైన మిక్స్‌డ్ మిల్లెట్ లడ్డూ, క్యారెట్ సూప్ తయారీ చేసి వాటి పోషక విలువలపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, కిచెన్ గార్డెన్లపై కూడ చర్చించబడింది.

ఐదు నుండి ఏడు రకాల ఆహార పదార్థాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మమ్మ కిషోరి వికాసం, బాల్యవివాహాల నివారణ గురించి వివరించగా, ।దిళిశి జి.సుధారాణి గారు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ధాన్యాల, ఆకుకూరల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడి టీచర్ శంకరమ్మ గారు వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడి స్కూల్‌లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తల్లిదండ్రులను ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో ఎంటిఎల్ చందు రెడ్డి, ఎంటి పద్మావతి, ఏ యన్ యం సంధ్య పాల్గొన్నారు. అనే ఒక తదితరులు పాల్గొన్నారు. ఏపీ సి యన్ ఎఫ్ ద్వారా ప్రకృతి వ్యవసాయం, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై చైతన్యం కల్పించడంతో ఈ కార్యక్రమం ప్రజలకు మేలైన మార్గదర్శకంగా నిలిచింది.



## మదనపల్లి డివైఈఓకు ఘన సత్కారం

పీలేరు మే 9 ప్రభాతవార్త :



డివైఈఓను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

మదనపల్లి డివైఈఓగా పీలేరు ఎంఈఓ వై. లోకేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సత్కరించాయి. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీలేరు మండల శాఖ యుటిఎఫ్ నాయకులు డివైఈఓను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ లోకేశ్వర్ రెడ్డి ఎంఈఓగా మండలంలో విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 పద్మావతి, యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివారెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సభ్యులు మస్తాన్, భాస్కర్, మునిరెడ్డి, సురేష్, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్.టి.యు ఆధ్వర్యంలో...** పీలేరు మండల ఎంఈఓ వై. లోకేశ్వర్ రెడ్డి మదనపల్లి ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో శుక్రవారం పీలేరు ఎస్.టి.యు మండల శాఖ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో జి. మహేశ్వర్ రెడ్డి, బివి రమణ, భాస్కర్ రెడ్డి, అన్సర్ బాష, బాలకృష్ణారెడ్డి, మల్లికార్జున రెడ్డి, సత్యనారాయణ, సురేంద్ర, ఎంవి నాయక్, నాగరాజ, బాలరాజు, వెంకటరమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కభజన కళాకారుడికి ప్రశంస పత్రం

పోరుమామిళ్ల రూరల్, మే 9ప్రభాతవార్త:



ఎస్వీ యూనివర్సిటీ తిరుపతిలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్, కల్చరల్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మన పల్లె జానపదం జాతర అనే కార్యక్రమంలో పోరుమామిళ్ల పట్టణానికి చెందిన చెక్కభజన కోలాటం కళాకారుడు చిత్తారి ఎల్లయ్యకు ప్రజా కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు జయపాల్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించి సన్మానించారు. మరుగున పడుతున్న మన పల్లె పాటలను వెలికి తీయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రశంసా అందుకున్న ఎల్లయ్యను పలువురు అభినందించారు.

## 11న అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు

పీలేరు మే 9 ప్రభాతవార్త :



ఈనెల 11న పౌర్ణమి సందర్భంగా అరుణాచలం వెళ్లే భక్తుల కోసం పీలేరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి, టికెట్ల రిజర్వేషన్ ప్రారంభించినట్లు డిపో మేనేజర్ నిర్మల తెలిపారు. శుక్రవారం డి ఎం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ ఆదివారం మధ్యాహ్నం పీలేరు నుంచి 2 గంటలకు బయలుదేరే ఎక్స్ప్రెస్ బస్సు టికెట్ల బుకింగ్ ప్రారంభించామన్నారు. టికెట్ ధర రూ.700లు మాత్రమేనని, ఆన్లైన్ ద్వారా సీట్లు రిజర్వ్ చేసుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు బస్ స్టేషన్ మేనేజర్ సెల్ నెంబర్ 9441774743కు కాల్ చేసి తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని పీలేరుతో పాటు పరిసర ప్రాంతాల యాత్రికులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ఆర్టీసీని ఆదరించాలని కోరారు.

## నేటి నుండి సెమీఫైనల్ మ్యాచులు..

సుండుపల్లె, మే 09, ప్రభాతవార్త

శనివారం నుండి సుండుపల్లె ఎం కె ఆర్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సెమీ ఫైనల్ మ్యాచులు జరుగుతాయని శుక్రవారం ఆర్గనైజర్లు జయరాం, వెంకటేష్ లు తెలిపారు. గత పది రోజుల నుండి ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్గీయ మిన్నమరెడ్డి శివారెడ్డి జ్ఞాపకార్థం జరుగుతున్న టోర్నమెంట్ సెమీ ఫైనల్ దశకు చేరుకున్నట్లు తెలిపారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి టోర్నమెంట్ లో మూడు మ్యాచ్లు వరుసగా గెలిచిన చెట్లు సూపర్ కింగ్స్ జట్టు, సచివాలయం (సచివాలయ ఉద్యోగుల) జట్టులు మొదటి సెమి ఫైనల్లో తలపడనున్నట్లు తెలిపారు. అలాగే టోర్నమెంటు లో వరుసగా రెండు విజయాలు సాధించిన కె.కె జట్టు, గబ్బర్ సింగ్ (వడ్డీ పల్లె) జెట్లు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు తలపడనున్నట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని తెలియపరిచారు. క్రీడాకారులు, క్రీడా అభిమానులు వీక్షించేందుకు రావాలని కోరారు.

## నలుగురు నిందితులు అరెస్ట్

- 1500 గ్రాములు గంజాయి, సెల్ఫోన్లు స్వాధీనం



ప్రొద్దుటూరు క్రైం, మే 9, ప్రభాతవార్త:

పట్టణంలోని పెన్నానది వంతెన వద్ద ఆర్టీపీపీ రోడ్డు, రామేశ్వరం సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం నలుగురు గంజాయి విక్రయిస్తున్న నిందితును అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1500 గ్రాములు గంజాయి, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వన్టౌన్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు ప్రొద్దుటూరు పట్టణం ఆర్ట్స్ కాలేజీ రోడ్డు వీధిలో నివసిస్తున్న షేక్ హుసేన్సయ్యద్ ఖాదర్, టప్ప నసీర్ రసూల్, షేక్ జమాల్ బాషా అనే నలుగురు నిందితులు మట్కా, గంజాయి, లిక్కర్ తదితర కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. తమకు రాబడిన సమాచారంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచినట్లు ఆయన తెలిపారు.

## ట్రిబుల్ ఐటీలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

వేంపల్లె : మే 09 (ప్రభాత వార్త):

ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించినట్లు డిఇ వెంకట నాగేంద్ర తెలిపారు. గురువారం వీచిన ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ వైర్ల పై పడడంతో రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని తెలిపారు. దీంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధించి యథావిధిగా విద్యార్థులకు అందించినట్లు చెప్పారు. విద్యుత్ ను సకాలంలో అందించినందుకు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్. రవికుమార్ లు అభినందించారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్ లో ఉన్న పియుసి 1 విద్యార్థులకు సెమిస్టర్ 2 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ట్రిపుల్ ఐటీ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి విద్యుత్ సమస్యలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని స్కూటరిస్టు మృతి

రాజంపేట అర్బన్,మే 09 (ప్రభాత వార్త):



నందలూరు మండలం చెయ్యరు వంతెనపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు.కడప డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు స్కూటర్ను ఢీకొనడంతో బోయినపల్లికి చెందిన ప్రభుదాస్ (23) అనే యువకుడు దుర్మరణం. రోడ్డు ప్రమాదంతో చెయ్యేరు వంతెన కిరువైపులా నిలిచిపోయిన వాహనాలు.సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ని పోలీసులు క్లియర్ చేశారు. నందలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆమె ఇరవై యేళ్ల కళ ఓ సినిమా !

**చెన్నెబోయిన వెంకట నరసమ్మ.. సాధారణ పల్లెటూరి మహిళ.. పేదరికంతో చదువుకోలేకపోయినా.. తెరపై అనుబంధాలు, ఆప్యాయతల్ని చూసి సినిమాపై ఇష్టం పెంచుకుంది. ఊరుదాటి వెళ్లకపోయినా.. ప్రపంచమంతా చూసే చిత్రం తీయాలనుకుంది. అందుకోసం రెక్కలు ముక్కలు చేసుకుంది. ఒక్కొక్క రూపాయి కూడబెట్టింది. 90 లక్షలు పోగేసింది.. ఎలాగైతేనేం.. తీసేసింది !**

అదీ దురాచారానికి బలైన స్త్రీల జీవితాల్ని ప్రశ్నిస్తూ.. అదెలానో.. ఆ కథేంటో ఆమెనే కనుక్కుంటే పోలా.. !

ఏంటీ న్వువ్వు సినిమా తీస్తావా.., అసలు సినిమా తీయడానికి ఎన్ని డబ్బులు కావాలో తెలుసా.. అని అంతా హేళన చేసినవారే. ఎంత చెప్పినా నేను అదే పాట పాడుతున్నా అని కోపంతో మా పెద్దబ్బాయి ఇంట్లోనుంచి వెళ్లిపోయాడు.

అసలీ పిచ్చి.. కనిగిరి శ్రీనివాసా హాలులో బ్రహ్మంగారి జీవిత చరిత్ర చూసినప్పటి నుంచి మొదలైంది. అప్పటికి నా వయసు పదకొండేళ్లు. అప్పట్నుంచి అమ్మని రెండు రూపాయలు అడగడం, చద్ది మూటకట్టుకుని ఫ్రెండ్స్తో నడుచుకుంటూ వెళ్లి సినిమాలు చూసి రావడం.. ఇదే పని. పొట్టేలు పున్నమ్మ, చిన్నమామయ్య.. ఇలా చాలానే చూశా. పద్నాలుగేళ్లకు పెళ్లయ్యింది. అత్తగారిది కొనకనమిట్ల దగ్గర పెదరికట్ల. మావారు వెంకటేశ్వర్లు రైతు. తరవాత ఆయనతో కలిసి 'పుట్టింటికి రా చెల్లి' సినిమాకి వెళ్లి బోరున ఏడ్చా. అప్పుడే ఎలాగైనా అలాంటి ఓ సినిమా తీయాలనుకున్నా.

**ఎంతున్నాయో తెమ్మన్నారు!...** సినిమా నిర్మాణానికి డబ్బులు దాయాలని ఓ పెద్ద డిబ్బీకొని తెచ్చా. అప్పటికి మాకు మూడెకరాల పొలం, 70 గొర్రెలు, మేకలు, 30 గేదెలు ఉండేవి. వ్యవసాయం చేస్తూ, పశువుల్ని చూసుకుంటూ.. పాలు అమ్మేదాన్ని. ఇలా వచ్చిన డబ్బుల్లో సగం ఇంటి ఖర్చులకు ఉంచి మిగిలినవి డిబ్బీలో వేసేదాన్ని. ఇలా ఇంట్లో తెలియకుండా గత ఇరవై ఏళ్లుగా వందా రెండొందలూ వెయ్యి చొప్పున అందులో వేస్తూ వచ్చా. మాటిమాటికి సినిమా గురించే మాట్లాడుతుంటే ఓసారి మా ఇంటాయనకీ అబ్బాయికీ విసుగొచ్చి ఎంత దాచావో తీసుకురా..

సినిమా తీయడం అంటే మాటలనుకుంటున్నావా అన్నారు. వెంటనే ఆ కుండను పగలకొట్టి లెక్కపెడితే రూ.29 లక్షలు పైనే ఉన్నాయి. అది చూసి వాళ్లు షాకయ్యారు. ఆపై నా దృష్టి మరల్చడానికి అవి సరిపోవన్నారు. దీంతో మళ్లీ సంపాదనలో పడ్డా. కూలికి వెళ్లా, చెరకు రసం అమ్మా, టిఫిన్ బండి పెట్టా. చివరికి కొవిడ్ సమయంలో మా ఊరి కొండ అంచున రాగి సంగటి హోటల్ ఏర్పాటు చేశా. నా లక్ష్యం ఒకటే సినిమా తీయాలి. నేనిక పట్టు వదలడం లేదని మా అబ్బాయి కోపగించి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎలాగోలా తన స్నేహితుల సాయంతో నా బిడ్డ ఆచూకీ తెలుసుకున్నా. ఏదో విధంగా సర్దిచెప్పా. చివరికి వాడి మనసు మారింది. నేను కోరుకున్నట్లు సినిమా తీయడానికి అంగీకరించాడు. నా ఊహలకు తగ్గట్లు ఓ కథ రాశాడు. తరవాత హైదరాబాద్కి వెళ్లి.. సినీ పరిశ్రమలో చిన్నచిన్న ఉద్యోగాలెన్నో చేశాడు. స్టూడియోలక వెళ్లి ఎందరో దర్శకుల్నీ నిర్మాతల్నీ కలిశాడు.

**ఎన్ని పనులు చేశానో...** చివరికి నటుడు రవిబాబుని కలిస్తే.. కథంతా విని సినిమా తీయడానికి అంగీకరించారు. సంతోషంతో నేనూ వెళ్లి ఆయన్ని కలిశా. నా పట్టుదలకు ఎంతో ముచ్చటపడ్డారు. తరవాత కొన్నాళ్లకు షూటింగ్ మొదలైంది. అయితే, నేను అనుకున్నట్లు ఆ డబ్బులూ సరిపోలేదు. దీంతో ఉన్న పొలాన్నీ అమ్మేశా. ఆ మొత్తమూ చాలక పుస్తెలనూ ఇచ్చేశా. మహిళా పాత్రలు బలంగా ఉంటే నాకు ఇష్టం. చదువు లేకపోయినా, సినిమా పరిజ్ఞానం ఎప్పటికప్పుడు పెంచుకున్నా. తెలంగాణలో దేవదాసీ వ్యవస్థలాగానే ఒకప్పుడు కోస్తాంధ్రలో మాతంగి ఆచారం ఉండేది. చాలాసార్లు వాళ్లని దగ్గర నుంచి చూశా. వాళ్ల పరిస్థితికి బాధపడేదాన్ని. ఇప్పుడు ఆ వ్యవస్థ మనుగడలో లేదు. కానీ వాళ్ల జీవితాల్లో నేటికీ మార్పులేదు. అందుకే, ఈ దురాచారానికి వ్యతిరేకంగా రాసుకున్న కథతో సినిమా తీశాం.



'స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' పేరుతో త్వరలో విడుదల కానుంది. రవిబాబు ప్రధాన పాత్రలో కనిపించను న్నారు. నిర్మాతగా నా పేరూ తెరపై కనిపిస్తుంది. మా అబ్బాయి వెంకట రవీంద్రనాథ్.. దీనికి దర్శకుడు. ప్రస్తుతం విడుదల పనులు జరుగుతున్నాయి. సినిమాకోసం నేను హోటల్ కట్టేస్తే ఎలా? అందుకే, ఆ పనుల్లో మా ఆయనా అబ్బాయీ ఉంటే.. నేనిక్కడ వండి వడ్డిస్తున్న ▫

## ఎర్రకోటలో తెలుగు మహిళలు

**ఊరి బాగుకోసం, జిల్లా అభివృద్ధి కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించారు. సొంత డబ్బునీ ఖర్చుపెట్టారు. అందుకే ఈ రోజున ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ప్రధాని ఎగరవేయడం మనమంతా టివిల్లో చూసి ఆనందిస్తే.. ఆంధ్రప్రదేశ్కు చెందిన ఈ మహిళలు నేరుగా పాల్గొనే అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.**

**మన్యం మెచ్చిన సర్పంచ్..!** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు సమీపంలో ఉంది మినుములూరు పంచాయతీ. 2021 ఫిబ్రవరిలో లంకెలి చిట్టెమ్మ సర్పంచ్గా ఎన్నికయ్యారు. అప్పటికి కొవిడ్ భయం ఇంకా తగ్గలేదు. దీంతో చిట్టెమ్మ సొంత డబ్బులతోనూ, మన్యంలో సేవలందిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్' సహకారంతోనూ 10 టన్నుల నిత్యావసర సరకులు అందజేశారు. ఆ సంస్థ సహకారంతోనే 350 మంది రైతులతో పాడేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసి అన్నదాతలకు అండగా నిలిచారు. గ్రామంలో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేసి స్థానిక యువతకు శిక్షణ ఇప్పించారు. దాతల



సహాయంతో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సదుపాయాలు కల్పించారు. రైతులకు విత్తనాలు, మొక్కలు పంచిపెట్టారు. మహిళలకు కుట్టు మిషన్లపై శిక్షణ ఇప్పించారు. చిట్టెమ్మ పట్టుదల కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం దీన్దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ అవార్డును రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. రాష్ట్ర ప్రభుత్వం మినుములూరును ఉత్తమ పంచాయతీగా గుర్తించింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరవ్వాల్సిందిగా పిలుపు రావడం చిట్టెమ్మను ఆనందంలో మునిగి తేలేలా చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు సర్పంచులకు ఈ గౌరవం దక్కగా ఉత్తరాంధ్ర నుంచి చిట్టెమ్మకు ఈ అవకాశం దక్కింది.

**నమ్మకాన్ని నిలబెడతాను..** చదువుకున్నా.. ఉద్యోగం వైపు కాకుండా, గ్రామాభివృద్ధికి అడుగులు వేశారు కవిత. ఈమె అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మండలం, గోళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్. ఎంఎ తెలుగు పూర్తిచేశారు. భర్త బొజ్జన్న వ్యవసాయం చేస్తారు. 2021లో



సర్పంచ్గా గెలుపొందిన కవిత, గ్రామంలో సొంత నిధులతో బోరు మోటర్లు, పైప్లైన్ల లీకేజీల మరమ్మతులు, పారిశుద్ధ్య పనులను చేయించారు. కేరళలో 2022 జులైలో దేశ స్థాయిలో జరిగిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమానికి గోళ్ల పంచాయతీ కార్యదర్శి హేమలత హాజరయ్యారు. 2022-23 సంవత్సరంలో ఉత్తమ పంచాయతీగానూ ఈ గ్రామం ఎంపికైంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వం రూ.50వేలు నగదు బహుమతినీ అందించింది. ఈ నెల 15న న్యూఢిల్లీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కవిత 20 నెలల బిడ్డ రుద్విన్తో సహా పాల్గొన్నారు. సర్పంచ్గా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నాను. ఈ ఆహ్వానం రావడం ఎంతో సంతోషంగా ఉంది అంటున్నారు. 34 ఏళ్ల కవిత.

**చిన్ననాటి కోరిక.....**

విశాఖకు చెందిన వడిసెల లిఖిత సెయింట్ జోసఫ్



కళాశాలలో బిఎ చివరి ఏడాది చదువుతోంది. అమ్మ భాగ్యలక్ష్మి, నాన్న ఉమామహేశ్వర కొండలరావు కారు డ్రైవర్. తాతయ్య ప్రొఫెసర్ బి.ప్రసాదరావు ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచి చదువుతో పాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉండేది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్వైకెఎస్) ఆధ్వర్యంలో ర్యాలీలు, తీరప్రాంత పరిశుభ్రతతో పాటు నేవీ, ఇతర మారథాన్లలో వలంటీర్గా ఉండేది. ఇటీవల విశాఖలో నిర్వహించిన జిల్లా యూత్ పార్లమెంట్లో తొలి స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో విశాఖ తరఫున పాల్గొని మేకిన్ ఇండియా.. విశ్వగురు అనే అంశంపై మాట్లాడి అందరి ప్రశంసలు పొందింది లిఖిత. చిన్నప్పటి నుంచీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనే కోరిక ఉండేది. ఎన్వైకెఎస్ ద్వారా మైభారత్ పోర్టల్ లో నమోదు చేసుకున్నా. అనూహ్యంగా స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక అతిథిగా ఆహ్వానం అందింది. వేడుకల్లో నేరుగా పాల్గొంటానని ఎప్పుడూ ఊహించ లేదు. చాలా సంతోషంగా ఉంది అంటోంది 20 ఏళ్ల లిఖిత.

**మాకు దక్కిన గౌరవం...**



దేశరాజధాని ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్యవేడుకలకు పంచాయతీరాజ్ విభాగం నుంచి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా పాల్గొన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్పర్సన్గా పలు అభివృద్ధి పనులు చేపట్టాం. గత రెండేళ్లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే విద్యార్థులకు ఆల్ఇన్వన్ పేరుతో అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన కీలకమైన అంశాలతో తయారు చేసిన పుస్తకాల్ని జడ్పీ నిధుల ద్వారా అందించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డాం. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో జిల్లా పరిషత్ ఆస్తులు, భూములు అన్యాక్రాంతమైన వాటిని స్వాధీనం చేసు కోవడంతో పాటు రక్షణ చర్యలు చేపట్టాం. ఇలా పల్లెప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టడంతో రాష్ట్రంలో మాకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లాలో జరిగే కార్యక్రమంలో మాట్లాడే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా అంటున్నారు హెనిక్రిస్టినా.

**మారుమూల ఉన్నా గుర్తించారు...**



గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరగడం, వ్యవసాయ కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచి స్థానిక, రైతు సమస్యలపై అవగాహన పెంచుకున్నారు పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ. అమ్మాయిలకు చదువు ఎందుకనే సమయంలోనూ తన తల్లిదండ్రులు ఆమెను బిఎ వరకు చదివించారు. పెళ్లయిన తర్వాత భర్త వీరవల్లి చంద్రశేఖర్ తోడ్పాటుతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా మండలంలో చెరువుల తవ్వకం, పూడికలు తీయించడం, పైపులైను ద్వారా మంచినీటిని అందించారు. మండలంలో ఆయా గ్రామాల్లో అక్షరాస్యత, పరిశుభ్రత, మద్యపాన నిషేధం, మౌలిక వసతుల కల్పన కోసం కృషిచేశారు. ఎక్కడో మారుమూల గ్రామమైన తోలేరు నుంచి నన్ను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉంది అంటున్నారు దుర్గాభవానీ. ▫

## ఫ్రిజ్‌ను ఎలా వాడుతున్నారు?

**మారుతోన్న కాలానికి అనుగుణంగా మనలో** చాలామంది ఇళ్లలో ఫ్రిజ్ వాడకం పెరిగింది. తాజా పండ్లూ, కూరగాయలూ, పాలు, మిగిలిన కూరలేవైనా సరే.. మొదట వెళ్లేది ఫ్రిజ్లోకే కదా! ఆహారం పాడవ కుండా ఉంటుందనుకుంటాం కానీ, దానివల్ల కలిగే నష్టాలూ బోలెడు..

వండిన ఆహారమైనా, వండనిదైనా సరే.. ఫ్రిజ్లో పెడితే అందులోని పోషకాలు ముఖ్యంగా విటమిన్-సి, బి లు నాశనమవుతాయట. చల్లని వాతావరణంలో బ్యాక్టీరియా వృద్ధిచెందే అవకాశమూ ఎక్కువే. తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిపోయి జలుబు, దగ్గు, జ్వరం..లాంటి వైరల్ వ్యాధుల బారినపడతాం. మొదట రుచిలో మార్పు కనిపిస్తుంది. ఆ తరవాత వాసన కూడా మారిపోతుంది. దీర్ఘకాలం ఇలానే తింటుంటే అనారోగ్యం పాలవుతామని చెబుతున్నారు నిపుణులు. ఎలా భద్రపరచామనననదీ ముఖ్యమే.. నిజానికి ఒక్కో ఆహార పదార్థాన్నీ ఒక్కో ఉష్ణోగ్రత వద్ద భద్రపరచాలి. వండినవీ, వండకుండా ఉన్నవీ, పాల ఉత్పత్తులు.. వంటివన్నీ వేటికవే వేరుగా ఉంచాలి. వండిన ఆహారాన్ని గ్లాస్ లేదా మెటల్ డబ్బాల్లో ఉంచడం శ్రేయస్కరం. పచ్చి కూరగాయలూ, పండ్లలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. ఎక్కువగా ఫ్రిజ్లో ఉంచిన ఆహారం తినే వాళ్లు తరచూ అనారోగ్యాలకూ గురవుతున్నారట. కమర్షియల్ కంటే ఇంట్లో రిఫ్రిజిరేటర్ వల్ల ఆహారం కలుషితం అయ్యే అవకాశాలు మూడురెట్లు అధికంగా ఉన్నాయని పరిశోధనలూ చెబుతున్నాయి. కాబట్టి, ఫ్రిజ్లోని ఆహారానికి సరిగా మూతలు పెట్టడంతోపాటు ఎక్కువరోజులు ఆహారం నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఫ్రిజ్ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. డైరీ ఉత్పత్తులూ, వండిన ఆహారం, వండని కూరగాయలూ, పండ్లూ వంటి వాటిని విడివిడిగా సర్దుకోఆలి. అన్నింటికంటే ముఖ్యంగా ఫ్రిజ్లో అవసరమునననవీ, లేనివీ పెట్టేసి నింపేయ కూడదు. దానివల్ల పోషక విలువలు తగ్గిపోవడమే కాక, నాణ్యతా తగ్గుతుంది. కాబట్టి, అవసరమై నంత మేరకే వండుకోవడం అలవాటు చేసుకోవాలి. ఒక్కోసారి మిగిలినా, వెంటనే తినడానికి ప్రయత్నించాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలం.

### హార్సిలీ హిల్స్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు

# వేగవంతంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**మదనపల్లి మే 9 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రముఖ హార్సిలీ హిల్స్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం బికొత్తకోట మండలం హార్సిలీ హిల్స్ పర్యాటక కేంద్రాన్ని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సందర్శించారు. ఈ సందర్భంగా బెంగళూరు నుండి అక్కడికి విచ్చేసిన ఒబెరాయ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అర్జున్ ఒబెరాయ్, ప్రెసిడెంట్ ఆర్.శంకర్ లతో కలిసి పర్యాటక అభివృద్ధిపై చర్చించారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ లో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో ఐదు నక్షత్రాల హోటల్ ను నిర్మించేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకు వచ్చిన విషయం విదితమే. కొండపై ఐదు నక్షత్రాల హోటల్ నిర్మాణానికి స్థల కేటాయింపు, నిర్మాణ అవకాశాలు, సాధ్యాసాధ్యాలు తదితరాలను ఈ సందర్భంగా వారు చర్చించారు.అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. బి కొత్తకోట మండలంలోని హార్స్లీ హిల్స్ కు పర్యాటకంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడి పర్యాటక అభివృద్ధిపై ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ అన్ని రకాల వసతులు వారికి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒబెరాయ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ తో కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ, సహకారం పట్ల వారు సంతృప్తి వ్యక్తపరిచారు. ఒబెరాయ్ సంస్థ బోర్డు సమావేశంలో చర్చించి ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలనే ఆలోచనను వారు వ్యక్తం చేశారు.

## లేబాకువారిపల్లెలో కిషోర్ వికాసం



కిశోర బాలికలతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.

పుల్లంపేట మే 8 (ప్రభాతవార్త

పుల్లంపేట మండలం వత్తలూరు గ్రామ పంచాయతీ లెబాకువారి పల్లి అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు వాటి నష్టాలను గురించి ఆ శాఖ వత్తలూరు సెక్టార్ సూపర్వైజర్ మణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఋతు స్రావం పరిశుభ్రత గురించి విశాల బాలికల కొందరికి ఆమె సమాచారాన్ని తెలియచెప్పారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మనముతో పాటు వత్తలూరు మహిళా పోలీస్, అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరీ వికాసమే సమాజ వికాసం

- ఐసిడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి



గాలివీడు, మే 9(ప్రభాతవార్త):

కిశోరీ వికాసమే సమాజ వికాసమని ఐసిడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగల్లు గ్రామంలో కిశోరీ వికాసం వేసవి సెలవుల శిక్షణా తరగతుల్లో బాల్యవివాహాల వలన కలిగే దుష్ప్రభావాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కిశోరీ బాలికల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే కిశోరీ వికాసం అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యానేరమని, బాల్యవివాహాలు ప్రోత్సహించే వారిపైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి బాల్య వివాహ నిషేధ కమిటీలు ప్రతి మొదటి శుక్రవారం, చివరి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసుకొని బాలల సమస్యలపై చర్చించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ భాగ్యమ్మ, ఏఎన్ఎం, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లకు మరమ్మత్తులు చేయండి

బివైఎస్ అధ్యక్షులు పునీత్.



మదనపల్లి మే 9 ప్రభాతవార్త

నియోజకవర్గంలో గుంతలతో పాడైన రోడ్లను మరమ్మతులు చేయించాలని బివైఎస్ అధ్యక్షులు పునీత్ డిమాండ్ చేశారు. శుక్రవార బివైఎస్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం నందు ఏవోకు మదనపల్లిలో పలుచోట్ల గుంతలు గతుకులతో పాడై ప్రమాదకరంగా మారిన రోడ్లు మరమ్మత్తులు చేయించి కొత్త రోడ్లు వేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ మదనపల్లిలో రోడ్డు అంతా గుంతలు, గతుకులతో పాడైపోయిందని, అలాగే రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన సేఫ్టీ ఇనుప రాడ్లు పాడైపోయి చెరువులోకి పడిపోయాయని, దీనివల్ల ప్రమాదవశాత్తు అదుపు తప్పితే ఒకపక్క అయితే చెరువులోకి, మరోవైపు కట్టకింద మెయిన్ రోడ్ లోకి పడి ఏకంగా ప్రాణాలు పోయే పరిస్థితి ఉందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, శ్రీనివాసులు, శశి కుమార్, బాలకృష్ణ, వినయ్, తారక్, ఉదయ్, గౌతమ్, త్రిలోక్, జగదీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు మే 09 ప్రభాతవార్త



అమ్మ హెల్పింగ్ హాండ్స్ మరియు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్ తెరిసా వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి మనిషి ముఖ్యమైన రోజులను సేవా మార్గంలో జరుపుకోవడం వల్ల మనం ఎంతో ఉన్నత స్థాయికి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అరవింద్, అశోక్, గంగయ్య పాల్గొన్నారు.

## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎడ్యుకేషన్ మే 9 ప్రభాతవార్త:




జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని వాటిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) అధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్యాలయం ముందు ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ. అనుమతులు లేకుండా, రెన్యువల్ గడువు ముగిసిన కూడా, షిఫ్టింగ్ అనుమతి లేకున్నా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లి దండ్రుల నుండి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల అక్రమాలపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్‌కి వినతి పత్రం అందజేశారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

రామసముద్రం మే 9 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమం గత 15రోజులుగా నిర్వహిస్తున్నామని ఎం. చంద్రకళ, విమల తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 9/30గంటల నుండి 2గంటలవరకు ఒక షిఫ్ట్ 2 గంటల నుండి 4గంటల వరకు రెండవ షిఫ్ట్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు 90రోజులు శిక్షణ అందించి పూర్తి అవగానే సర్టిఫికెట్ అందజేస్తామని. తర్వాత కుట్టు మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మహిళల కోసం ప్రభుత్వమే కుట్టు మిషన్ ఉచితంగా అందిస్తుందన్నారు.



### ఉపాధి హామీ కూలీలకు

# 200 రోజులు పని దినాలు కల్పించాలి

మదనపల్లి మే 9 ప్రభాతవార్త



ఉపాధి హామీ కూలీలకు పని దినాలు 200 రోజులు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కార్మిక వర్గం, రైతాంగం, దేశావ్యాప్తంగా చేపట్టిన మే 20 సార్వత్రిక సమ్మెలో ఉపాధి కార్మికులు పాల్గొని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి మండలం, పోతపోలు, భూమాకవారిపల్లి, నేతాజీ కాలనీ తదితర పని ప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు తగ్గిపోతున్న నేపథ్యంలో రెక్కల కష్టమే ఆధారంగా జీవిస్తున్న కూలీలకు 100 రోజుల ఉపాధి పనులే దిక్కవుతున్నాయన్నారు. కూలీలందిరికి 100రోజులు పనులు చూపించాలంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 2.50 లక్షల కోట్లు కేటాయించాలి. కానీ, కేవలం 83 వేల కోట్లు (30శాతం) మాత్రమే కేటాయించిందని, రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అరకొర నిధులు పక్కదారి పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేసిన రెండు వారాల్లోపు వేతనాలు ఇవ్వాల్సి ఉన్నా, 13 వారాలుగా వేతనాలు ఇవ్వడం లేదని, రోజువారి కూలి డబ్బులతో పూట గడిచే కూలీలకు 100 రోజులైనా వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతుకాలనీ ప్రశ్నించారు. ఎం.పీలు, ఎమ్మెల్యేలు తమ జీతాలు నెలకు 50 వేలకు పైగా పెంచుకున్నారు. కానీ ఉపాధి కూలీలకు మాత్రం కేవలం ఏడు రూపాయలు పెంచారని అన్నారు. పని ప్రదేశంలో కనీస వసతుల ఊసే లేదని, పనిముట్లు ఎనిమిదేళ్లుగా ఇవ్వకపోతే పనులు ఎలా చెయ్యాలని అన్నారు. గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరగాలంటే ఉపాధి పనులు 200 రోజులు పెంచాలని, ప్రస్తుత ధరలకు 600 రూపాయలు వేతనం ఇస్తేనే జీవించగలరని ఆర్థికవేత్తలతో పాటు సుప్రీంకోర్టు సైతం చెప్పిందని, వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతరు చేయడం లేదని అన్నారు. మే 20న కార్మికులు తమ చట్టాలు, పని భద్రత కోసం దేశవ్యాప్త సమ్మె చేస్తున్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు చట్టం కోసం రైతులు గ్రామీణ హర్తాల్ చేస్తున్నారని, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కూలీలు మే 20న ఉపాధి పనులు బంద్ చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

## వైద్యుల సూచనలతో సుఖప్రసవాలు

ముద్దనూరు, మే 09, ప్రభాతవార్త:



గర్భిణీలు మొదటి నెల నుంచి వైద్యుల సూచనలు సలహాలు పాటిస్తే ప్రతి ఒక్కరూ సుఖ ప్రసవం అయ్యి బిడ్డ తల్లి క్షేమంగా ఉంటారని గైనకాలజిస్ట్ వైద్యాధికారిని తేజ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు వైద్యాధికారులు శ్రీకాంత్, నాగార్జున్ తెలిపారు. 32 మంది గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించగా వారిలో ముగ్గురు గర్భిణీ మహిళలు ప్రమాదకరంగా ఉన్నట్లు గుర్తించి వారికి తగిన సూచనలు సలహాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మహిళా పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకుని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవం అయ్యే విధంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,ఆరోగ్య పర్యవేక్ష కులు శోభకుమారి, రామారావు, వైద్య సిబ్బంది ఇందిరమ్మ, వెంకటరవణమ్మ సునీత, ఓబులేష్ ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## దేశరక్షణలో సైనికుల కృషి ప్రశంసనీయం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లెక్రైం, మే 9 ప్రభాతవార్త :




దేశరక్షణను కాపాడటం కోసం సైనుకుల చేస్తున్న కృషి ప్రశంసనీయమని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా కొనియాడారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూరు విజయం దేశానికే గర్వకారణం అన్నారు. భారతదేశం ఉగ్రవాదాన్ని అరికట్టడానికి చేపడుతున్న సిందూరుకు దేశంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాల్సిన అవసరముందన్నారు. పాకిస్తాన్ నేరుగా సైనికులను ఎదుర్కొనే ధైర్యం లేక పౌరులపై దాడులకు పాల్పడటం నీచమైన చర్య అన్నారు. గురువారం రాత్రి డ్రోన్లు, యుద్ధ విమానాలతో భారతపై దాడులకు తెగించిందన్నారు. అయితే మన దేశ సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిందన్నారు. ప్రపంచదేశాలు భారతదేశంకు పూర్తి మద్దతు తెలపటం మన విజయం అన్నారు. ఎమ్మెల్యే వెంట విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ ఎన్.సేతు, తెలుగుదేశం నాయకులు వున్నారు.

## శ్రీసాయి కళాశాలలో క్యాంపస్ ప్లేసెమెంట్స్

103 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశం

రాయచోటి మే 9 ప్రభాతవార్త



శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో అట్టివో టెక్నాలజీ సొల్యూషన్స్, ఫ్యాక్స్ కాన్, ఇరా ఆటో మోషన్ సంస్థల ప్రతినిధులు వరుసగా చిట్టిరాజ్, గంగూల్ రెడ్డి, రేష్మ, డాక్టర్ సుబ్రమణ్యం మరియు చందన హాజరయ్యారు. ఎంపిక ప్రక్రియలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మొత్తం 156 మంది విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో ఫ్యాక్స్ కాన్ సంస్థ 75 మందిని, అట్టివో టెక్నాలజీ సొల్యూషన్స్ 16 మందిని, ఇరా ఆటో మోషన్ 12 మందిని ఎంపిక చేసుకున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ. 2.4 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థుల ఉద్యోగ అవకాశాల మెరుగుదల కోసం మొదటి సంవత్సరం నుంచే లాజికల్, అర్థమెటిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## కూటమి ప్రభుత్వం అక్రమ కేసులపై దృష్టి

మదనపల్లి మే 9 ప్రభాతవార్త



దేశం మొత్తం యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతుంటే కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులపై దృష్టి పెట్టిందని వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తోందని, రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తోందనన్నారు. శుక్రవారం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పత్రిక, ఛానల్‌ను లక్ష్యంగా చేసుకుని వేధింపు లకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ చర్యలను ప్రజలంతా గమనిస్తు న్నారని, ప్రజా సమస్యలు, అభివృద్ధి, ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించి వైసీపీ నేతలు, పత్రికపై అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు.

## పక్కా గృహాల నిర్మాణాలు వేగవంతం చేయండి

తంబళ్లపల్లె మే 9 ప్రభాతవార్త :



మండలంలో అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణపు పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషాద్రిని ఆదేశించారు. శుక్రవారం తంబళ్లపల్లె పంచాయతీ ఇట్నేని వారి పల్లి హౌసింగ్ లేఔట్ లో ఇండ్ల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అసంపూర్తిగా ఉన్న150 పక్కా గృహాలకు నిధులు విడుదల అయ్యాయని అందులో బీసీ, ఎస్సీలకు రూ 50వేలు, ఎస్టీలకు రూ75 వేలు కేటాయించడం జరిగిందన్నారు. పక్కా గృహాల లబ్ధిదారులు నిర్మాణాల పనులు వేగవంతం చేయడానికి మండలంలోని సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వారికి పరిష్కార మార్గాలకు హౌసింగ్ అధికారులు సహకరించేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆయన వెంట హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

తంబళ్లపల్లె మే 9 ప్రభాతవార్త :



వేసవి వడగల్పుల ప్రభావంతో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని తంబళ్లపల్లె సిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి సూచించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వేసవిలో ఎండలో ఎక్కువ తిరగరాదని, ఓఆర్ఎస్ రీహైడ్రేషన్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలని, గ్లూకోస్ నీటితోపాటు కొబ్బరి నీళ్లు, చల్లటి నీళ్లు తీసుకోవాలన్నారు. ఆహారంగా ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకొని అధిక వేడి వాతావరణానికి తేలికపాటి దుస్తులు ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి పరిస్థితి విషమిస్తే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి తరలించి ఉపశమన చర్యలు చేపట్టాలని సూచించారు. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో వడదెబ్బ రోగులకు ప్రత్యేకంగా ఓఆర్ఎస్ కార్నర్ వాటర్ ఏర్పాట్లు తోపాటు ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## అనుమానితంగా సంచరిస్తే సమాచారం ఇవ్వండి

కమలాపురం మే 09 ప్రభాతవార్త



కమలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్‌లో సిఐ రోషన్ ఎస్ఐ విద్యాసాగర్ తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఉన్న అనుమానితులను పోలీసులు విచారించారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మీ ఏరియాలలో ఎవరైనా అనుమానితంగా సంచరిస్తే వెంటనే కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సెల్: 9121100529 లేదా కమలాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై సెల్: 9121100532 ఈ నెంబర్లకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వవలసిందిగా పోలీసులు తెలియజేశారు.

## ఆరోగ్య సేవలు, పౌష్టికాహారం చాలా అవసరం

పీలేరు మే 9 ప్రభాతవార్త :




పండ్లు పాలు బ్రెడ్ పంపిణీ చేస్తున్న వైద్యులు

గర్భవతులు సకాలంలో ఆరోగ్య సేవలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం పొందినప్పుడే సురక్షిత మాతృత్వం సాధ్యమని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి తెలిపారు. పీ.యం.ఎస్.యం.ఏ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ఆరోగ్య పరిక్షలు, చికిత్స అందించారు. గర్భిణీ కాలంలో కనీసం నాలుగు సార్లు వైద్యనిపునులచే పొందే ఆరోగ్య పరీక్షల ఫలితంగా రక్తహీనత, బిపి, మధుమేహం, మొదలగు ఆరోగ్య సమస్యలు తెలుసుకుని, గర్భిణి స్త్రీలకు డాక్టర్ తగు సూచనలు, మందులు ఇచ్చారు. స్థానిక ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న రాజమ్మ సహాయ, సహకారంతో 27 మంది గర్భవతులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ,, ఏఎన్ఎంలు నాగవేణి, కృష్ణమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ కుమార్, ఆశ కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించాలి

పోరుమామిళ్ల రూరల్, మే 9ప్రభాతవార్త:



పోరుమామిళ్ల పట్టణం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, కుక్కల బెడద విపరీతంగా ఉందని తరచూ దాని కారణంగా పిల్లలు, పెద్దలు కూడా కుక్క కాటుకు గురవుతున్నారని దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారి రవి శంకర్ రెడ్డి కి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తరచూ వీధి కుక్కలు పగలు రాత్రి తేడా లేకుండా స్వైర విహారం చేస్తూ, పిల్లలు మరియు పెద్దలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, వీటిపైన తగు చర్యలు తీసుకొని వీటిని దూర ప్రాంతాలకు తరలించాలని కోరుతూ ! అలాగే చెత్త సేకరణ కూడా ప్రతి దినం పంచాయతీ పరిధిలోని అన్ని వీధులలో సేకరించాలని ఆయన ఈవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పౌరులు పీరా,షరీఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

## మడితాడులో కిషోర్ బాలికా వికాసం

సుండుపల్లె, మే 09, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మడితాడు సెక్టార్లో సూపర్వైజర్ వనజ అధ్యక్షతన కిషోర్ బాలిక వికాసం నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిమాణాలు గురించి, అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు ఉండి విన్వాహ చేసుకుంటే తల్లి అనారోగ్యం పాలు కాకుండా ఉంటుందని, ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని ఆమె తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన వయసు ప్రకారం కాకుండా వివాహం చేసుకుంటే అది చట్టరీత్యా నేరమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కిషోర్ బాలికలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే 104వైద్య సేవలు

రామసముద్రం మే 9 ప్రభాతవార్త



మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో శుక్రవారం ఇంటివద్దకే104 వైద్య సేవలు డాక్టర్ సునీత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వీరు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల వైద్యం పై దృష్టిపెట్టారన్నారు. బీపి షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు . ప్రతిఒక్కరూ వేడినీళ్లు మరగ పెట్టి చల్లార్చిన తాగాలన్నారు. ఇందులో భాగంగానే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. జ్వరం, దగ్గు, కీళ్ళనొప్పులు, నరాల బలహీనత, వంటి లక్షణాలు కలిగినవారికి ఉచితంగా వైద్యం అందించారు. ఈకార్యక్రమంలో సురేంద్ర ఎఎన్ఎం గీతారాణి, ఎసి. వెంకట ముని,బానుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులకు పోటీలు

కురబలకోట మే 9 ప్రభాతవార్త



మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు ఫిలిం మేకర్స్ క్లబ్ వారు స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సినీ క్రాఫ్ట్2K25 కార్యక్రమంపై పోటీలను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రఫీ, రీల్స్, స్క్రిప్ట్ రైటింగ్ మరియు యాక్టింగ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తీసిన ఫోటోలను, రీల్స్, షార్ట్ ఫిలిమ్స్‌ను ఇందులో ప్రదర్శించారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలోని ఫిలిం మేకర్స్ క్లబ్ వారు విద్యార్థులలో ఫోటోగ్రఫీ, వీడియోలపై గల నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇది ఒక మంచి అవకాశం అని, ఇది కల్పించిన క్లబ్ వారిని అభినందనలు తెలియజేసారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను ప్రిన్సిపాల్ అందజేశారు కార్యక్రమంలో కళాశాల సాక్ కోఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత , ఫిలిం మేకర్స్ క్లబ్ కోఆర్డినేటర్ రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక జెండా మాను మహోత్సవం

లక్కిరెడ్డిపల్లె : మే 09 ప్రభాతవార్త



మత సామరస్యానికి ప్రతీక జెండా మాను మహోత్సవమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం దూదేకులపల్లె లో వైభవంగా జరుగుతున్న జెండా మాను మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి, ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోచిన్న భాష, రఫీ,మహమ్మద్ రఫీ, వలి, అమీర్, అల్లభక్స్, రియాజ్, పబ్బా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

లక్కిరెడ్డిపల్లి, మే 08; ప్రభాతవార్త




ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఉషారాణి పేర్కొన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో వ్యవసాయం ఉద్యానవన మహిళా సమైక్య లకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం పోస్టల్ ఆవిష్కరించారు. ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయబోయే రైతులు ఖరీఫ్ సీజన్లో ప్రణాళిక తయారు చేసుకొని ముందుగా ప్రకృతి ఎరువులు పొలాలకు నింపుకొని లోతుక్కులు చేయాలన్నారు లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ అధికారి రమేష్ బాబురావు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ కు ప్రణాళిక ప్రకారం వేసవిలోదిక్కులు మట్టి నమూనా ఎక్కువగా ప్రకృతి ఎరువులు వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు కూడా గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ యశోద హరిప్రియ భావన ఏపీఎం నిరంజన్ ఎంపీలు సరస్వతి రమణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చంద్రమోహన్ నాగమణి గంగిరెడ్డి రైతులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్య సేవల్లో ఆర్టీసీ

పీలేరు మే 9 ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళకు చాతిలో నొప్పి రావడంతో డ్రైవరు అత్యవసరంగా బస్సును పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తిప్పారు. ఈ సంఘటన శుక్రవారం పీలేరులో చోటు చేసుకుంది వాల్మీకిపురం మండలానికి చెందిన రాజేష్ కుమార్ (నిమ్మనపల్లె పీఎస్ లో కానిస్టేబుల్) భార్య కుసుమ చాతిలో నొప్పి ఉందని వైద్యం కోసం తిరుపతికి బయలుదేరారు. రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లు వద్దకు వెళ్లగానే ఆమెకు చాతిలో నొప్పి ఎక్కువైందని అక్కడే బస్సు దిగేశారు. ఇదే సమయానికి తిరుపతి నుంచి పీలేరు వస్తున్న పల్లెవెలుగు బస్సు డ్రైవరు పరిస్థితిని గమనించి ఆమెను బస్సులో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర సేవల విభాగానికి తీసుకొచ్చాడు. అక్కడ సకాలంలో ఆమెకు వైద్యం అందించడంతో ఆమెకు ప్రాణాపాయం తప్పింది. డ్రైవరు మధుసూదన్, కండెక్టర్ పృద్వి కుమార్ ను పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ నిర్మల ప్రత్యేకంగా అభినందించారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

# నేటి నుంచి భువనగిరిపల్లె లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు


భువనగిరి కొండపై ఆలయం ఏరియల్ వ్యూ


లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్

**రాజంపేట అర్బన్, మే9 ప్రభాతవార్త**

రాజంపేట ప్రాంతంలోని ప్రసిద్ధి చెందిన భువనగిరి పల్లె లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. శనివారం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసి ప్రారంభిస్తారు. లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తులకు ప్రత్యేక పూజలను చేస్తారు. ఆదివారం లక్ష్మీనరసింహ స్వామి జయంతి వేడుకలు జరుగుతాయి. ఇదే రోజున ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుంది. ప్రతిరోజు రాత్రి వేళ స్వామికి వివిధ వాహన అలంకారాలతో గ్రామోత్సవం జరుగుతుంది. ఈనెల 13న అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. భక్తులు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహస్వామి కోరిన కోర్కెలు తీర్చే భువనగిరి పల్లె నరసింహస్వామిగా ఈ ప్రాంత ప్రజలు విశ్వసిస్తారు.

### సర్పంచ్ చొరవతో విధుల్లోకి చేరిన కార్మికులు

# సిబ్బందికి జీతాలు మంజూరు చేయిస్తా

**వేంపల్లె : మే 09 ప్రభాతవార్త:**

పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి గత 5 నెలలుగా జీతాలు రాక పోవడంతో విధుల్లోకి వెళ్లకుండా రెండు రోజులైనా శుక్రవారం పంచాయతీ సిబ్బంది ధర్నా చేపట్టారు. దీంతో సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి జీతాల విషయం పై పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డితో చర్చించి జీతాలు మంజూరు చేయాలని కోరడంతో జీతాలు మంజూరుకు ఇఓ రామసుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ధర్నా చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కూడ సర్పంచ్ శ్రీనివాసులు చర్చించి అందరికి జీతాలు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామని ధర్నాను విరమించి విధులకు హాజరు కావాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఇచ్చిన హామీ మేరకు విధుల్లోకి చేరి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ. 10 వేలు చోప్పున చెల్లింపులు చెల్లిస్తామని ఇఓ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామ పంచాయతీలో రూ 16 లక్షలు ఉన్నాయని వాటిని సిబ్బంది జీతాల కోసం ఉపయోగిస్తామని ఇఓ చెప్పినట్లు వారు చెప్పారు. ముందు జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఇఓను కోరడంతో ఆయన కూడ స్పదించినట్లు చెప్పారు. అలాగే ఈనెలాఖరకు మార్కెట్ టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో సిబ్బందికి మొత్తం



జీతాలు చెల్లిస్తామని కార్మికులకు ఇఓ హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వాల్సిన అవసరం లేదని ముందు కార్మికుల జీతాలకు, తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు ఖర్చు పెట్టాలని ఇఓను కోరినట్లు చెప్పారు. ఇఓ హామీ మేరకు సిబ్బందితో ధర్నాను విరమించి విధులకు హాజరు అయ్యేలాగా చేసినట్లు చెప్పారు. తమ హామీని ఒప్పుకొని ధర్నాను విరమించిన కార్మికులకు, ఇఓకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు.

### వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి

# కళ్యాణ మహోత్సవం



**రాజుపాళెం, మే 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శుక్రవారం మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీదేవి, భూదేవి సమేతంగ వేద పండితులు నిర్వహించిన కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారి కళ్యాణంను భక్తి శ్రద్ధలతో తిలకించారు. వెల్లాల బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణంను ఆలయ ఈఓ వెంకటరమణ, ఉత్సవ కమిటీ చైర్మెన్ జి.ఎల్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య వ్యాఖ్యాత సుబ్బ నరసయ్య శర్మ స్వామి వారి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ విశిష్టతను తెలుపుట ఎంతగానో అలరించింది. ముఖ్యంగా ఆలయం నుండి కళ్యాణ వేదికకు అంగరంగ వైభవంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలను శాస్త్రోక్తంగా మంగళ వాయిద్యాలతో తీసుకురావటం, ఎదురుకోళ్ల కార్యక్రమం, కళ్యాణంలో కంకణదారణ, మంగళసూత్ర దారణ, తలంబ్రాల ఘట్టాలు వేద పండితుల మంత్రోచ్ఛరణతో, ప్రతి ఘట్టం యొక్క విశిష్టతను వివరించడం హాజరైన భక్తులను ఎంతగానో అలరించింది. క్షేత్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సంజీవ రాయస్వామి, శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, ఉక్కు ప్రవీణ్‌కుమార్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంను తిలకించారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సుబ్బిరెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెనగలూరు మే 10 ప్రభాతవార్త**

రేపు అనగా 10.5.25 వ తేదీన ఉదయం, రెండవ శనివారం పెనగాలూరు మండలం నందు విద్యుత్ శాఖవారు సబ్స్టేషన్ నందు మరమ్మతుల్లు చేసుకుంటారు అందువలన విద్యుత్ కు అంతరాయము కలుగును, కావునా ప్రజలు సహాకరించగలరు అని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన రూరల్ సీఐ

**బద్వేలు అర్బన్, మే 9, ప్రభాతవార్త**

ప్రస్తుతం నెలకొన్న భారత్ పాకిస్తాన్ మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బద్వేలు రూరల్ సీఐ నాగభూషణ్, తన సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. గోపవరం మండలం పి.పి.కుంట చెక్ పోస్ట్ వద్ద వద్ద పలు వాహనాలను సిబ్బందితో కలిసి పరిశీలించి అందుకు సంబంధించి రికార్డులను చెక్ చేయడం జరిగింది. అలాగే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని అందుకు తగు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా హెల్మెట్ లేని ప్రయాణం కూడా తప్పేనని తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారులకు తగు సూచనలు ఇచ్చారు. వాహనదారులు వారి వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా చెక్ చేసుకొని తమ వద్ద ఉంచుకోవాలని అలాగే సమయం ముగిసిన వాహన పత్రాలను తిరిగి పునరుద్ధరించుకోవాలి అని సూచించారు. అంతేగాక ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.




## రోగులకు మెరుగైన వైద్యం అందించండి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా


వైద్యులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లెక్రైం, మే 9 ప్రభాతవార్త :**

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, వైద్యులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆసుపత్రిని అకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు, ల్యాబ్, ఓపి చికిత్సలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చికిత్సల కోసం మదనపల్లె ఆసుపత్రికి రోజుకు వెయ్యిమంది రోగులు రావటం జరుగుతోందన్నారు. వారందరికి మంచి వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యులపై వుందన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి సమస్యలు వున్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. వైద్యుల కొరతను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాతానన్నారు. మదనపల్లె ఆసుపత్రికి పిపిపి పద్దతిలో నిర్వహించాలని అదికారులు నిర్ణయించారని, అయితే మదనపల్లె ఆసుపత్రిని పిపిపి పద్దతిలో కాకుండా పూర్తి ప్రభుత్వమే నిర్వహించేలా చూడాలని ముఖ్యమంత్రికి విన్నవించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించటం జరిగిందన్నారు. ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుల సేవలపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట సూపరింటెండెంట్ కోటేశ్వరమ్మ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరికి మద్దతుగా ర్యాలీ



**ప్రొద్దుటూరు అర్బన్, మే 9 ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం దగ్గర నుంచి శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ఆధ్వర్యంలో భారత దేశం చేస్తున్న ఆపరేషన్ సిందూర్ కి మదత్తుగా జరిగిన ర్యాలీలో డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి, మాజీ సైనికులు ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల వీరారెడ్డి మాట్లాడుతూ భారతదేశం పాకిస్తాన్‌పై తప్పక విజయం సాధిస్తుందని భారత్ ఆర్మీ ముస్కర మూకలను, ఉగ్రవాదులను తుద ముట్టించి భారత్ ను తిరుగులేని దేశంగా నిలుపుతుందన్నారు.

## పీలేరులో వీర జవానుకు అశ్రునివాళి


వీర జవాన్‌కు కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న వైకాపా శ్రేణులు

**పీలేరు మే 9 ప్రభాతవార్త :**

భారతదేశ సరిహద్దులో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సత్య సాయి జిల్లాకు చెందిన జవాన్ ఎం. మురళీ నాయక్ కు పీలేరు వైఎస్ఆర్‌సిపి తరపున అశ్రు నివాళులు అర్పించారు. శుక్రవారం రాత్రి పీలేరు క్రాస్ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు వీర జవాన్ చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, దేశాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం

### 47.26 లక్షలు

**బ్రహ్మంగారిమఠం, మే 9 ప్రభాతవార్త :**

జగద్గురు త్రికాలజ్ఞాని శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను రాష్ట దేవాదాయ శాఖ కర్నూల్ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్, ఇన్స్పెక్టర్లు జనార్ధన్, శివయ్య, ఈ.ఓ శ్రీధర్, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీర భద్రయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, గోవింద స్వామి,సమక్షంలో మఠం ప్రాంగణం నందు 7 శాశ్వత, 4 తాత్కాలిక హుండీలు శుక్రవారం లెక్కింపు నిర్వహించారు. అందులో 47లక్షల 26వేల 627 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం వచ్చి నట్లు కర్నూలు డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ హుండీలు మార్చి 21 నుండి మే 9 వరకు ఏర్పాటు చేసిన 11 హుండీలని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. అలాగే ఉండిల ద్వారా 8 గ్రాములు బంగారం, 530 గ్రాములు వెండి వచ్చిందన్నారు. హుండీల లెక్కింపు కార్యక్రమం లో సేవ సమతి సభ్యులు,భక్తులు, స్థానికులచే నిర్వహించడం జరిగిందన్నారు.



## ఎస్సీ సబ్సిడీ రుణాల గడువు పెంచాలి

**బద్వేలు అర్బన్, మే 9, ప్రభాత వార్త**



ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ కి సంబంధించి రుణాల గడువు పెంచాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి కోరారు. శుక్రవారం ఆయన పలువురు ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ కు గడువు నేటితో ముగియనున్నదని, అయితే ఆన్లైన్ పనిచేయనీ కారణంగా మరియు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, తెచ్చుకునేందుకు ఎక్కువ సమయం సమయం పడుతోందని, దీంతో చాలా మంది దరఖాస్తు చేసుకో లేదని, కావున వీరి ఇబ్బందిని గుర్తించి సంబంధిత శాఖ అధికారులు ఎస్సీ కార్పొరేషన్ రుణాల గడువు పెంచాలని కోరారు .ఈ కార్యక్ర మంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య బాల మహాసేన గౌరవ అధ్యక్షులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, కిశోర బాలికల ఆరోగ్య రక్షణపై అవగాహన



**రాజుపాళెం, మే 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రం-1 పరిధిలోని బిసి కాలనీలో శుక్రవారం బాలికల ఆరోగ్యం, బాల్య వివాహాలు, కిశోర బాలికల మానసిక, శారీరక మార్పు వారికి కలిగే భయాందోళణ, పౌష్టికాహారం అంశాలపైన ఐసిడిఎస్ సిడిపిఓ ఆరుణ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమంను నిర్వహించారు. కిశోర బాలికలు, తల్లులకు, కిశోర వికాసం కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి, సూపర్‌వైజర్ నాగరత్నమ్మ, సీహెచ్ఓ సుభాషిణి, ఏఎన్ఎం మరియమ్మ, మహిళా పోలీసు గౌసియా, అంగన్వాడి కార్యకర్తలు చంద్రావతి, పద్మావతి, సౌజన్య, అనురాధ, సుభాషిణి, నూర్జహాన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ డ్రైవ్‌లో 10 మంది ఎంపిక



క్యాంపస్ డ్రైవ్ లో ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు

**పీలేరు మే 9 ప్రభాతవార్త :**

పీలేరులోని సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఆల్ డిజి టెక్నో కంపెనీ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో పదిమంది ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో 2 దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 10 మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు హెచ్ఆర్ మేనేజర్ బాబా ఫక్రుద్దీన్ ఉత్తర్వులు అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడాదికి రూ.2లక్షల వేతనం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డితో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య, అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.

## 47మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

**దువ్వూరు, మే 09, ప్రభాతవార్త:**

స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ పథకం కింద 47మంది గర్భవతులకు వైద్య చికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ సురేష్ బాబు, రోషిణి, హేమలతలు తెలిపారు. వీరిలో 13మంది గర్భవతులు కష్టతరమైన వారిగా గుర్తించి వారికి స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతిరోజు ఆకు కూరలు వినియోగించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగే విధంగా చూడాలని వారికి జనని శిశు సురక్షణ, పీఎం మాతృత్వ వందన, మాతృత్వ యోజన పథకాల ద్వారా లబ్ది జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, బయన్న పాల్గొన్నారు.






















అన్నమయ్య జిల్లా
నందలూరు, ఓబులవారిపల్లె, వీరబల్లి
మొలకలచెరువు, బి కోత్తకోట,
పెద్దతిప్పసముద్రం
రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

కడప జిల్లా
కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె
వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్
అట్లూరు, వేముల, మైలవరం
జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 07.05.2025 నుండి 10.05.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086